మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : నంద కిషోర్    సంపుటి : 08    సంచిక : 79    శుక్రవారం    29 - 08 - 2025    పేజీలు: 8    వెల: 4

## కృష్ణానదికి పెరిగిన వరద ఉధృతి



2 లో..



## క్వింటాకు రూ.1,200 చొప్పున

# ఉల్లిని కొనుగోలు చేయాలి

- ఉల్లి రైతులకు గుడ్ న్యూస్.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..
- ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (గురువారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఈరోజు నుంచే క్వింటాకు రూ.1,200 చొప్పున రైతుల వద్ద నుంచి ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతుబజార్ల సంఖ్యను పెంచటంతోపాటు ఆధునికీకరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు సీఎం చంద్రబాబు.

2 లో..



### ఏడేళ్ల తర్వాత తొలిసారిగా

## చైనాకు ప్రధాని మోదీ


- గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం ఇదే మొదటి పర్యటన
- ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేక భేటీ
- ఆదివారం టియాంజిన్‌లో ఇరు దేశాధినేతల ద్వైపాక్షిక చర్చలు

మన గళం, న్యూఢిల్లీ : భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ)

2 లో..

### పాఠశాల వాష్‌రూమ్‌లో బిడ్డకు జన్మనిచ్చిన

## తొమ్మిదో తరగతి విద్యార్థిని



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: కర్ణాటకలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పాఠశాల వాష్‌రూమ్‌లో బిడ్డకు జన్మనిచ్చింది. ఈ ఘటన యాద్గిర్ జిల్లాలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసు కోగా.. గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. యాద్గిర్ జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వాష్‌రూమ్ లోపల తొమ్మితో తరగతి విద్యార్థిని మగబిడ్డకు జన్మనిచ్చింది. బాలిక, నవజాత శిశువు ఇద్దరూ ఆరోగ్యంగానే ఉన్నారు. వారు షాహాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై సుమోటోగా కేసు నమోదు చేశారు. అంతేకాదు ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం



- మంత్రి టి.జి భరత్

మనగళం, కర్నూలు సిటీ : ప్రతిపక్ష పార్టీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. డీఎస్సీ పోస్టుల భర్తీపై మంత్రి టి.జి భరత్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యరంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. అయితే యువత బాగుపడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందన్నారు. ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ

2 లో..

### ఎల్లమ్మ ఆలయ ప్రహరీ పునర్నిర్మాణానికి

## భూమిపూజ చేసిన టీజీ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న పురాతన ఎల్లమ్మ ఆలయ ప్రహరీ గోడ పునర్నిర్మాణ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురాతన ఎల్లమ్మ ఆలయం ప్రహరీ పునర్నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ ఆలయాన్ని పరిశీలించారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఆలయ కమిటీ ప్రతినిధులకు సూచించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి పను సలహాలు సూచనలను ఆయన అందజేశారు . అనంతరం టీజీ వెంకటేష్ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకుడు ప్రతాపరెడ్డి తోపాటు శివ, స్థానిక నాయకులు తెలుగు మహేష్, తిమ్మారెడ్డి, వీరప్ప, సాయినాథ్ ,తో పాటు బజరంగ్ నాయకులు పాల్గొన్నారు.



## హిమాచల్‌పై ప్రకృతి ప్రకోపం

### 310 మంది మృతి, 38 మంది గల్లంతు

మన గళం డెస్క్ : హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలిపి రూ.2,62,336.38 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది.

రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం.. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి అంటే జూన్ 20 నుంచి ఆగస్టు 27 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా మరణించిన వారి సంఖ్య 310కి చేరింది. అందులో

2 లో..

### తక్షణమే కంట్రోల్ రూమ్‌లు

## ఏర్పాటు చేయండి

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలో విస్తారంగా వర్షాలు : హోం మంత్రి అనిత



మన గళం, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు... అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల పరిస్థితిపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్

2 లో..

## జన సైనికుల్లో జోష్

- విశాఖలో నేటి నుంచి 'సేనతో సేనాని' సమావేశాలు..
- పార్టీ శ్రేణులతో మూడు రోజుల పాటు మమేకం కానున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్



మన గళం, విశాఖపట్నం : జనసేన పార్టీ పునరుత్తేజానికి శ్రీకారం చుట్టింది. పార్టీ కార్యకర్తలతో మమేకమవుతూ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయడానికే జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించిన 'సేనతో సేనాని' సమావేశాలు ఈరోజు నుంచి విశాఖపట్నంలో నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నాయకులు,

2 లో..

### రేవంత్ రూపంలో ఉన్న వినాయక

## విగ్రహాన్ని తొలగించాలని డిమాండ్

హైదరాబాద్ అఫూపురాలో సీఎం రేవంత్ రూపంలో గణేశ్ విగ్రహం



మన గళం, హైదరాబాద్ : హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో ఏర్పాటు చేసిన ఓ గణనాథుడి విగ్రహం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో నెల కొల్పిన ఈ విగ్రహంపై స్థానిక

2 లో..

## ఏడేళ్ల తర్వాత తొలిసారిగా చైనాకు ప్రధాని మోదీ

శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది. జపాన్‌లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

## హిమాచల్‌పై ప్రకృతి ప్రకోపం



వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 158 మంది మరణించగా.. రోడ్డు ప్రమాదాల్లో 152 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 369 మంది గాయపడ్డారు. 38 మంది గల్లంతయ్యారు. ఈ వర్షాలకు మండి జిల్లా అత్యధికంగా ప్రభావితమైంది. అక్కడ 51 మంది మరణించారు. అందులో 29 మరణాలు వర్ష సంబంధించినవి కాగా, 22 రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించినవి. ఇక కాంగ్రాలో 49, చంబాలో 36, సిమ్లాలో 28 మరణాలు నమోదయ్యాయి. ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. విద్యుత్, నీటి సరఫరా పథకాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు కలిపి మొత్తం రూ.2,62,336.38 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు అంచనా. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం.. బుధవారం సాయంత్రం నాటికి రెండు జాతీయ రహదారులు సహా దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 582 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు, మండి, కాంగ్రా, సిమ్లా జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కులు జిల్లాలో మాత్రమే -03, -305లను అధికారులు మూసివేశారు. 1,155 విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 346 నీటి సరఫరా పథకాలు పనిచయడం లేదు.

## రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని డిమాండ్

ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది హిందూ మనోభావాలను కించపరచడమేనని ఆరోపిస్తూ, విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, వినాయక చవితి వేడుకల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలోని అఘాపురాలో తెలంగాణ ఫిషరీస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా రూపొందించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుడు కాదు, ఆయన రూపంలో విగ్రహం పెట్టడం సరికాదు" అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ విగ్రహాన్ని, మండపాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. ముఖ్యమంత్రిపై గౌరవంతోనే విగ్రహం పెట్టి ఉండవచ్చని, కానీ ఇలాంటి చర్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. మత విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు.

## మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం


బడులకు నూతన వెలుగులు తెస్తున్నామన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి టి.జి భరత్ గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3,619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు.

### క్వింటాకు రూ.1,200 చొప్పున

# ఉల్లిని కొనుగోలు చేయాలి

**– పెట్టుబడులపై చర్చ...**

మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలకు ప్రోత్సాహకాల ప్రతిపాదనలు, పరిశ్రమల కోసం ఏపీఐఐసీ ప్రతిపాదనలు, ప్రైవేటు పార్కులు, ఎంఎస్ఎంఈ పార్కుల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రైవేటు మెగా ఇండస్ట్రియల్ పార్కులు, టూరిజం శాఖ ప్రతిపాదనలు, విద్యుత్ శాఖ ప్రతిపాదనలపై మాట్లాడారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ ప్రతిపాదనలకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో చర్చించి ఆమోదం తెలిపామని అన్నారు. ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం



ద్వారా రూ. 53,922 కోట్ల పెట్టుబడులతో 83,437 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు సీఎం చంద్రబాబు.

## తక్షణమే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి

రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు, ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. మరోవైపు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగల పట్ల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.




# జన సైనికుల్లో జోష్

కార్యకర్తలు భారీగా హాజరు కానున్నట్లు సమాచారం. పవన్ కల్యాణ్ విశాఖలోనే మకాం వేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా సమావేశాలు నిర్వహించి తాజా రాజకీయ పరిణామాలు, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారు. సమావేశాల్లో భాగంగా ఈ నెల 29వ తేదీ (శుక్రవారం) ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావం నుంచి పని చేసిన పది మందిని ఎంపిక చేసి వారితో వివిధ అంశాలపై అధినేత పవన్ కల్యాణ్ ముచ్చటిస్తారు. అదే రోజు రాత్రి ఉత్తరాంధ్ర ప్రాముఖ్యతను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మున్సిపల్ స్టేడియంలో, బీచ్‌రోడ్డులోని వైఎంసీఏ హాల్ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. అలాగే, 30న ఇందిరా గాంధీ ప్రియదర్శిని స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సభా ప్రాంగణానికి చేరుకుని ప్రసంగిస్తారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన ఈ సేనతో సేనాని సమావేశాలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయి. సభలో పార్టీ భవిష్యత్ లక్ష్యాలు, కూటమి పాలనపై సమీక్ష, కార్యాచరణపై పవన్ స్పష్టత ఇవ్వనున్నట్లు సమాచారం. జనసేన కార్యకర్తలతో నేరుగా మాట్లాడే ప్రయత్నం చేయడం, వారికి ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పార్టీకి పునరుజ్జీవం లభిస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్ రాజకీయాల కోసం వ్యూహాత్మక సమావేశాలుగా ఇవి ఉపయోగపడనున్నాయని వారు పేర్కొన్నారు.

# కృష్ణానదికి పెరిగిన వరద ఉధృతి

మన గళం, మచిలీపట్నం: కృష్ణానదికి వరద ప్రవాహం మెల్లగా పెరుగుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వరద ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి కారణంగా, ఇప్పటికే 3.26 లక్షల క్యూసెక్కుల నీరు నదిలోకి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తోట్లవల్లూరు ప్రాంతంలో ప్రత్యేకంగా టీమ్ సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదాన్ని ముందుగానే నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. బుడమేర ముంపు ప్రాంతంలోని ప్రజలను ముందుగానే హెచ్చరించాం అని కలెక్టర్ వెల్లడించారు. వరద నీరు ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉన్నందున, ఆ ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నదికి ఆనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను సురక్షిత



ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ప్రయాణ వాహనాలు, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు అన్ని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నది ఒడ్డున, లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారుల సూచనలను పాటించాలని కోరారు. ఎవరూ వాగులు, వరద నీటిని దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

## బస్సు, రైళ్లలో చోరీలు.. నలుగురు మహిళా దొంగల అరెస్టు

మన గళం డెస్క్ : బస్సులు, రైళ్లలో ప్రయాణించాలంటే సామాన్యులు హడలెత్తిపోతున్నారు. రోజురోజుకీ దొంగతనాలు పెరిగిపోతున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా మాయ చేసి బంగారం, డబ్బు కొట్టేసే గ్యాంగ్‌లు పెరిగిపోతున్నాయి. తాజాగా అనంతపురం జిల్లా పరిధిలో బస్సులో ప్రయాణిస్తున్న మహిళ రూ. 23 లక్షల బంగారం చోరీకి గురైంది. విజయవాడ రైల్వే పోలీసులు రూ. 8 లక్షల విలువైన బంగారం ఉన్న బ్యాగ్‌ను దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ ఘటనల గురించి పూర్తి వివరాలు ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. బస్సుల్లో ప్రయాణిస్తూ బ్యాగులు, బ్యాగుల్లో నగలు కొట్టేసే మహిళా దొంగల ముఠాను అనంతపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులు చిత్తూరు జిల్లాకు చెందిన నలుగురు మహిళలు. వారంతా సమీప బంధువులు. వీరు చిన్నప్పటి నుంచి మహిళ ప్రయాణికుల బ్యాగుల్లో నగలు, నగదు కొట్టేసే ముఠాగా చలామణి అవుతున్నారు. అనంతపురం జిల్లా కనేకల్‌లో ఓ ప్రయాణికురాలి బ్యాగు నుంచి 23 లక్షల రూపాయల విలువైన నగలు చోరీ జరిగింది. ఆ మహిళ వెంటనే ఫిర్యాదు చేయగా పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కొన్ని గంటల్లోనే నలుగురు సభ్యుల మహిళా దొంగల ముఠాను పట్టుకున్నారు.

## గెలివి రామకృష్ణపై దాడి చేసిన దోషులను శిక్షించాలి

మనగళం, కర్నూలు సిటీ : గత నాలుగు రోజులు క్రితం గెలివి ఇండస్ట్రీస్ అధినేత రామకృష్ణ సొంత స్థలాన్ని ఆక్రమించుకునేందుకు వెళ్లి మళ్లీ అతని పైనే దాడి చేయించిన దోషులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎమ్ డీ రఫీ డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా అయినప్పటి నుండి రాజకీయ నాయకుల పేర్లు చెప్పి కొందరు దళారులు ఖాళీగా ఉన్న స్థలాలను దౌర్జన్యంగా కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థలాలను ఆక్రమిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని, మంత్రిఫరూక్, జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ స్పందించి దుండగలను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు జిల్లా దేవనకొండ కు చెందిన మాల వెంకటేశ్వర్లు ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికత్స పొందాడు. అనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజుని సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా రూ 1,23,919 మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఎంపీ తన కార్యాలయంలో బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు సీఎం చంద్రబాబుతోపాటు ఎంపీ నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపాడు.

## అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించొద్దు



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అర్హులైన దివ్యాంగుల పింఛన్లను తొలగించొద్దని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ దశాబ్దాలుగా పింఛన్ల తీసుకుంటున్నదివ్యాంగులపై కుంటిసాకులతో అనర్హత వేటు వేయడం సమంజసం కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40 శాతం నుండి దివ్యంగుల పింఛన్లకు అర్హులని జీవో జారీ చేశారని, ఆ జీవో ప్రకారం రెండు దశాబ్దాలుగా పింఛన్ పొందుతున్నా దివ్యాంగులను విచారణ పేరుతో పింఛన్ తొలగించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అవయవాల లోపంతో 40 శాతానికి లోబడి పింఛన్ కు అర్హులు కాని దివ్యాంగులు ఎందరో ఉన్నారని, అయితే ప్రభుత్వం 30% పర్సెంటేజీతో అర్హత కల్పించడం ద్వారా ఎంతో మందిని దివ్యాంగులను ఆదరించిన వారవుతారని చెప్పారు. ప్రభుత్వం దివ్యాంగుల స్థితిగతులను చూసి పాత పింఛన్లను తొలగించుకోకుండా కొత్త పింఛన్లకు 30% పర్సెంటిజ్ తో కొత్త జీవో ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దివ్యాంగులకు విద్యా ఉద్యోగాలలో ఉన్న 4% రిజర్వేషన్లను 6% పెంచి వయోపరిమితి 50 సం రాలుకు పెందాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు స్థానిక సంస్థలలో ఇతర రాష్ట్రాల తరహాలో 5% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని 48వ వార్డు ఇంచార్జి, స్టేట్ హాజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. వృద్ధులు, వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి ఇంటి వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు 48వ వార్డు లో ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు ఖాజా, అజయ్, అన్వర్ మరియు చారి తదితరులు పాల్గొన్నారు.

## తిలక్ నగర్ కొట్టాలకు పట్టాలు మంజూరు చేయాలి



మనగళం, కర్నూలు సిటీ : జీవో నెంబర్ 30 ప్రకారం కర్నూలు నగరంలోని 42 వ వార్డు బాలగంగాధర్ తిలక్ నగర్ లో గత 50 సంవత్సరాల నుండి నివాసముంటున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ తిలక్ నగర్ పట్టాల సాధన సమితి ఆధ్వర్యంలో కల్లూరు మండల కార్యాలయం ముందు సి. చలపతి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం కల్లూరు మండలం తసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి టి. రాముడు, జిల్లా నాయకులు నగేష్, మహిళా సంఘం నాయకులు జె.కిరణ్ మయి మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి తిలక్ నగర్ లో నివాసం ఉంటున్న పేదలందరికీ జీవో నెంబర్ 30 ప్రకారం ఇంటి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారందరికీ కరెంటు బిల్లులు, ఇంటి పన్ను రసీదులు, ఆధార్ కార్డులు అదే అడ్రస్ పై ఉన్నాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం తిలక్ నగర్ లో నివాసం ఉంటున్న 160 కుటుంబాలు పేదల ఇళ్లను పరిశీలించి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం, మంత్రి ఇంటి దీక్ష చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తిలక్ నగర్ పట్టాల సాధన కమిటీ సభ్యులు మురళి, కృష్ణ, వెంకటేశ్వర్లు, రమేష్, మల్లికార్జున,సిద్ధప్ప, పురుషోత్తం, వెంకటేశ్వరమ్మ, వెంకట లక్ష్మమ్మ, శకుంతల మునెమ్మ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఓటు హక్కును హరిస్తున్న బీజేపీ,ఈసీ

- యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్
- యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్



మనగళం, కర్నూలు సిటీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో భాగంగా బీహార్ రాష్ట్రంలో సాగుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు రాజీవ్ యాత్రలో కర్నూలుకు చెందిన యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడారు. రాజీవ్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రకు బీహార్ ప్రజలు అపురూప స్వాగతం పలుకుతున్నారన్నారు. విద్యార్థులు, ప్రజలు, యువత, నిరుద్యోగులు, రైతులు సైతం రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు మద్దతుగా నిలవడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, బీజేపీ ప్రభుత్వం అడ్డదారిలో అధికారాన్ని చేపట్టిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో మత కుల విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుందని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యాత్రకు అడుగడుగునా జెండాలతో స్వాగతంపలుకుతూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్ చోరీ అంశంపై బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోడీ గారు మౌనం వహించడం చాలా విడ్డూరమన్నారు.

## అల్లర్లను సృష్టించే మద్యాన్ని అరికట్టండి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా వ్యాప్తంగా వినాయక ఉత్సవాలు అయిపోయేంతవరకు మద్యాన్ని అరికట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా డివైఎఫ్ఐ నాయకులు సాయి ఉదయ్ విజ్ఞప్తి చేశారు. విచ్చలవిడిగా మద్యం విక్రయాల మూలంగా అల్లర్లు సృష్టించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ డీవైఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లర్లకు, అసాంఘిక కార్యక్రమాలకు కారణమయ్యే మద్యాన్ని వినాయక ఉత్సవాలు ముగిసేంతవరకు మద్యం షాపులను బెల్టు షాపులను మూసివేయాలని అన్నారు. కుల మతాలలకతీతంగా బంధుమిత్రులతో స్నేహితులతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ వినాయక చవితిని అని, అలాంటి వాతావరణంలో జరగాల్సిన పండుగలు విచ్చలవిడి మద్యపానంతో మనశ్శాంతి లేకుండా ప్రశాంతత లేకుండా ఇబ్బంది పడుతూ జరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఈ విచ్చలవిడి మద్యం ప్రత్యేకించి నిమజ్జనం సందర్భంగా గొడవలు, అల్లర్లకు దారితీసే అవకాశం ఉందని, అధికారులు స్పందించి మద్యం షాపులు బెల్ట్ షాపులు ఉత్సవాలు పూర్తయింతవరకు బందు చేసి ప్రశాంత వాతావరణంలో పండగ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్
- పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం “ఓపెన్ ఫోరం” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బీఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చన్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు

## డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవాలి




మనగళం, కర్నూలు సిటీ : డిపాజిట్ ఖాతాల గురించి తెలుసుకోవాలని మించిన్ బజార్,కర్నూల్ ఎస్ బీఐ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ) పూల బజార్, కర్నూల్ మీటింగ్ హాల్ నందు జరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ వర్క్ షాప్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అధ్వర్యములో, ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు గారి పర్యవేక్షణ లో నిర్వహించడమైనది. పి శిరీష మేనేజర్ కేడీసీసీ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి అశోక్ కుమార్, ఎస్ పుష్ప రాజ్ హెడ్ మాస్టర్, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ తహేరున్నిసా, తెలుగు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ రెడ్డి ప్రసంగించారు. “ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్‌లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి, బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలి, బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలి” అని వివవరించారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ యూబీఐ కింగ్ మార్కెట్ బ్రాంచ్, రవి మోహన్ ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ కింగ్ మార్కెట్ కర్నూలు మాట్లాడారు. వర్క్ షాప్ లో రిసోర్స్ పర్సన్లు బాబు రావు, ఎస్ నబి రసూల్, ట్రైనర్ పులి కొండ, బి రాముడు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఏపీకే ఫైల్స్ తో జాగ్రత్త

- ఈ ఫైల్స్ లింకులను తొందరపడి క్లిక్ చేయకండి
- డౌన్ లోడ్ / ఇన్ స్టాల్ చేయకండి
- మీ వ్యక్తిగత / బ్యాంక్ ఖాతా వివరాలు దొంగిలించబడతాయి
- హెచ్చరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : నకిలీ ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ చలాన్ పేరుతో వచ్చే మెసెజ్ లు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ చలాన్ పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో “ఆర్టీఓ చలాన్.ఏపీకే, ట్రాఫిక్ చలానా.ఏపీకే, ఈ చలాన్ ఏపీకే, పీఎం కిషాన్ ఏపీకే, ఎస్బీఐ రివార్డ్స్ ఏపీకే అనే పేర్లతో వైరల్ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఏపీకే ఈ చలాన్ పేరున నేరం చేసే విధానం...

ముందుగా ఏపీకే ఫైల్ ను పంపుతారు. నమ్మదగిన వాట్సాప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండా ఏపీకే ఫైల్ ను క్లిక్ చేసి ఇన్స్టాల్ చేస్తారు. వెంటనే ...మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్లైన్లో కొనుగోళ్లు జరిగినట్లు మెసేజ్లు వస్తాయి.

ఏపీకే ఫైల్ ను మీరు ఇన్స్టాల్ చేస్తే ...

అది మీ ఎస్ఎమ్ఎస్ లను యాక్సెస్ చేయగలదు(ఓటీపీలను తెలుసుకోవచ్చు). మీ బ్యాంక్ అకౌంట్, క్రెడిట్ కార్డు వివరాలను తెలుసుకోవచ్చు. మీ ఫోన్ ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరు. సైబర్ నేరాల పట్ల ఫిర్యాదు చేయడానికి వెంటనే 1930 కి కాల్ చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.

## పర్యవేక్షకులుగా విధులు నిర్వహించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

మనగళం, కర్నూలు సిటీ : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వయోజన విద్యా శాఖలో పర్యవేక్షకులుగా పనిచేయుటకు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు, భాషా పండితులు, పీఈటీ ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వయోజన విద్య జిల్లా చైర్ పర్సన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 5 పర్యవేక్షక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 45 సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నవారు డిప్యూటేషన్ కు అర్హులుగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9849909213, 8008843200 నెంబర్ లలో లేదా కర్నూలు లోని వయోజన విద్య కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# వీధి రౌడీలా మాట్లాడుతున్న వైఎస్ జగన్

**– 11 సీట్లకు పరిమితం చేసినా మారనితీరు – ధ్వజమెత్తిన కుడా చైర్మన్ సోమిశెట్టి**



మనగళం, కర్నూలు సిటీ : మాజీ సీఎం వైస్ జగన్ వీధిరౌడిలా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా ఆయన తీరు ఏ మాత్రం మారలేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఎద్దేవా చేశారు. గురువారం టీడీపీ కార్యాలయంలో సోమిశెట్టి పాత్రికేయులతో మాట్లాడారు. వైఎస్ జగన్ రెడ్డి ఏమి మాట్లాడుతున్నారో ఎవ్వరికీ అర్థం కావడం లేదని, ఏమైనా మతి భ్రమించిందా అనే అనుమానం వస్తుందన్నారు. ఒక్క అవకాశం అంటూ 2019లో సీఎం పీటం దక్కించుకున్న జగన్ రెడ్డి.... వ్యవస్థలను నాశణం చేశారన్నారు. ఫ్యాక్షనిజం పాలనను చూసిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో గట్టిగా గుణపాఠం చెప్పారని, ప్రతిపక్ష హెూదా సైతం దక్కనివ్వకుండా 11 సీట్లకు పరిమితం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా కూటమికి జైకొట్టి తిరుగులేని 216 సీట్ల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ రెడ్డి తీరు మారుతుందనకుంటే... ఇంకా ధారుణంగా వీధి రౌడీలా ... ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులను హెచ్చరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తాను అధికారంలోకి వస్తే ఒక్కొకరి కథ తేలుస్తానని హెచ్చరించడం మాజీ సీఎం హెూదాకు తగునా అని నిలదీశారు. చంద్రబాబు నాయుడికి వయస్సు... అయిపోయిందని... ఉంటారో... పోతారో తెలియదంటూ... మాజీ సీఎం జగన్ మాట్లాడడం విచారకరమని విమర్శించారు.

సూపర్ సిక్స్ పథకాలు... సూపర్ హిట్

ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు స్వీకరించి ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన వాగ్దా నాలన్నింటినీ అమలు చేస్తున్నారని సోమిశెట్టి పేర్కొన్నారు. ప్రత్యేకించి సూపర్ 6 పథకాలను తూచా తప్పకుండా.. కేవలం ఏడాదిన్నరలోపే అమలు వేశారని, చంద్రబాబునాయుడిపై ప్రజలకు ఉన్న నమ్మకం ఇంకా పెరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. చంద్రబాబుపై పెరిగిన ప్రజాభిమానాన్ని జీర్ణించుకోలేని మాజీ సీఎం జగన్ రెడ్డి తన ఛానల్ లో తప్పుడుగా ప్రచారాలు చేయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి కుంటలు, చెరువులు, ప్రాజెక్టులు నిండు కుండలను తలపిస్తుంటే కళ్ళు ఉండి చూడలేని కబోదిలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారన్నారు. తన డూప్లికేట్ ఛానల్ సాక్షిని అడ్డు పెట్టుకొని రాజధాని ఆమరావతిని చంద్రబాబు ముంచేస్తున్నాడని అంటూ ప్రచారం చేయిస్తున్నారని, ఎక్కడో ఉన్న నీటిని చూపించి ఇది అమరావతి అంటూ దుష్ప్రచారం చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకనైన చంద్రబాబుపై, కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి అభాండాలు... తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని.... లేని పక్షంలో ప్రజల చేతిలో ఇంకా పెద్ద గుణపాఠం చవిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా సోమిశెట్టి హెచ్చరించారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టంపై అవగాహన సదస్సు



మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనల మేరకు ఐఐఐటీ డీఎం రిజిస్టర్ రాజ్ కుమార్ మాంజ్హివాల్ ఆధ్వర్యంలో కర్నూలు సిబిఐ జిల్లా జడ్జి శోభా రాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి గురువారం తాంద్రపాడు నందు గల ఐఐఐటీ డీఎం నందు నూతన విద్యార్థుల కు చట్టాలపై అవగాహన కల్పించారు. జడ్జి శోభా రాణి లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి లీలా వెంకట శేషాద్రి పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాలేజీ డీన్ సత్తిబాబు, ప్రొఫెసర్ లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీబీ పేషెంట్లకు పౌష్టికాహార కిట్ల పంపిణీ

మనగళం, కర్నూలు సిటీ : ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ లో



భాగంగా నంద్యాల టీబీ క్లినిక్ నందు జిల్లా జిల్లా వైద్య అధికారి, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబి అధికారి ఆధ్వర్యంలో లో టీబీ వ్యాధిగ్రస్తులకు దాతలు (నిక్షయ్ మిత్ర) ద్వారా పౌష్టికర కిట్లను పంపిణీ చేశారు. నంద్యాల జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట రమణ ఇద్దరు టీబీ వ్యాధి గ్రస్తులను, డాక్టర్ శారదా బాయ్ ఒకరిని, నంద్యాల వాస్తవ్యులు శివపార్వతి రెడ్డి పదిమందిని దత్తత తీసుకున్నారు. అదేవిధంగా డ్లాటో ఆఫీస్ డాక్టర్లు ముగ్గురు టీబీ పేషెంట్లను దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న 15 మంది వ్యాధి గ్రాస్తులకు పౌష్టికహర కిట్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ప్రముఖులు ముందుకు వచ్చి టీబీ వ్యాధి గ్రాస్తులను దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యాధిగ్రస్తునికి నెలకి 500 రూపాయాలు 6 నెలలకి 3 వేల రూపాయల విలువ చేసే పౌష్టికాహారం అందించ వలసి ఉంటుంది అని తెలియ జేశారు. డాక్టర్ శారదబాయ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రాస్తులకి మంచి పౌష్టికాహారం ఇవ్వడం ద్వారా టీబీ వ్యాధిని త్వరగా నయం చేయవచ్చున్నారు. కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తేజస్విని, డాక్టర్ పీటర్ వసంత్, డాక్టర్ వినయ్, నంద్యాల జిల్లా పీపీఎం కో ఆర్డినేటర్ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇదెక్కడి న్యాయం ? కేజీ ఉల్లి రూపాయనా?



**– రైతులు ఏమి కావాలి... ప్రభుత్వం ఏమి చేస్తుంది ?**
**– ధ్వజమెత్తిన వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి**

మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు. కేజీ ఉల్లి కేవలం రూపాయినా... రైతులు ఏమి కావాలి... ప్రభుత్వం ఏమి చేస్తుందని ధ్వజమెత్తారు. కర్నూలు మార్కెట్ యార్డును గురువారం వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగాల భరత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్ రెడ్డి తదితర నాయకులతో కలిసి ఎస్వీ మోహన్ రెడ్డి సందర్శించారు. ఉల్లి రైతులకు ఆయన మాట్లాడారు. వారం రోజుల నుంచి కొనే దిక్కు లేక మార్కెట్ యార్డ్ లో వేచి చూస్తున్నామంటూ రైతులు ఎస్వీ ఎదుట వాపోయారు. కష్టపడి పండించిన పంట అమ్మితే కనీసం ఆటో బాడిగలకు రాలేదని రైతులు వాపోయారు. ఒక ఎకరా ఉల్లిని పండించడానికి లక్ష నుండి 1,30,000 ఖర్చు అవుతుందని, 50 నుంచి 70 క్వింటాలు వచ్చినా మార్కెట్లో క్వింటాల్ 100 నుంచి 300 మాత్రమే ధర పలుకుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధంగా అయితే ఒక ఎకరాకు 20 నుంచి 30 వేలు మాత్రమే చేతికొస్తాయని రైతులు కన్నీరు మున్నీరయ్యారు.. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉల్లి ధర తగ్గితే ప్రభుత్వం కొనుగోలు చేసి రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు బజార్ల ద్వారా విక్రయించి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. మార్కెట్ యార్డ్ నుంచి ఇంటికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నామని, ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ధైర్యం చెప్పిన ఎస్వీ కూటమి సర్కార్ తీరుపై మండిపడ్డారు. భయపడే ఆలోచనలు చేయవద్దని, మీకు అండగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. మీకోసం పోరాడుతారని ధైర్యం చెప్పారు. గతంలో పొగాకుకు ధర పడిపోతే జగన్ మోహన్ రెడ్డి ఒంగోలు రైతులను పరామర్శిస్తే అప్పుడు ప్రభుత్వం మేల్కొందని గుర్తు చేశారు. మిర్చికి ధర పడిపోతే జగన్ మోహన్ రెడ్డి గుంటూరు మార్కెట్ యార్డుకు వెళ్తే ప్రభుత్వం కదిలిందని, మామిడి ధర పడిపోతే రైతులను జగన్ మోహన్ రెడ్డి పరామర్శిస్తే కేంద్ర ప్రభుత్వం కదిలిందని చెప్పారు. ఉల్లి రైతులకు కూడా జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే ఉల్లిని రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు కొనుగోలు చేసి రాష్ట్రంలో రైతు బజార్లలో విక్రయించాలని డిమాండ్ చేశారు. వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ప్రధానమైన పంట ఉల్లి అని చెప్పారు. రాష్ట్రంలో సాగు జరిగే ఉల్లిలో 90% కర్నూల్ జిల్లాలోనే సాగు చేస్తారని, సంవత్సరంలో మార్కెట్ కు వచ్చే మొట్టమొదటి పంట కూడా ఉల్లి పంటనే అని అన్నారు. సీజన్ మొదట్లోనే ఈ పరిస్థితి ఉంటే ఇంకా 50 రోజుల పైన ఉల్లి పంట మార్కెట్ కి వస్తుందని, అప్పుడు ఏమి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. వారం రోజుల నుంచి రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, కనీసం వారి వైపు ప్రభుత్వం కాని, అధికారులు కానీ చూసిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, మల్లికార్జున, తిరుమలేష్ రెడ్డి, రైతు భాగం కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కార్పొరేటర్ మునియమ్మ నాయకులు శేఖర్,, ఉలి రైతులు పాల్గొన్నారు.


# అమరవీరుల సాక్షిగా మరో విద్యుత్ ఉద్యమం చేపడతాం




**– వామపక్ష పార్టీల నాయకులు ప్రతిజ్ఞ**

మనగళం, కర్నూలు సిటీ : బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల సాక్షిగా చంద్రబాబు తీసుకున్న స్మార్ట్ మీటర్లకు, విద్యుత్ వారాలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష పార్టీలు నాయకులు, కార్యకర్తలు, ప్రతిజ్ఞ పూనారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్థలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం సీపీఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో విద్యుత్ సంస్కరణలు తీసుకుని వచ్చిన సందర్భంగా దాదాపు 6 నెలలపాటు విద్యుత్ పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఆ పోరాటం ఉదృతం కావడానికి కర్నూలు జిల్లానే నాంది పలికిందన్నారు. 2000, జూలై 28వ తేదీ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగిన బహిరంగ సభ లో చంద్రబాబు ఉపన్యాసాన్ని అడ్డుకుని విద్యుత్ సంస్కరణలో వెనక్కి తీసుకెళ్లాలని మహా ఉద్యమాన్ని చేపట్టామని, చంద్రబాబు సభ భగ్నం అయిందని, అదే విద్యుత్ పోరాటానికి నాంది పలికిందని వారు తెలిపారు. ఆ తర్వాతనే ఆగస్టు 28వ తేదీన వేలాదిమంది ప్రజలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని, ఆ సందర్భంగా దుర్మార్గంగా చంద్రబాబు ప్రభుత్వం బషీర్బాగ్ దగ్గర కాల్పులు జరిపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ వర్ధన్ రెడ్డి, బాలస్వామి మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. ఆ తరువాత దాదాపు 15 సంవత్సరాల పాటు చంద్రబాబు నాయుడును అధికారానికి ప్రజలు దూరం పెట్టారని తెలియజేశారు. రాష్ట్ర విభజన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన చంద్రబాబు నాయుడు విద్యుత్ జోలికి వెళ్ళను అని చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. మళ్లీ తిరిగి 2017లో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయడం మొదలు పెట్టారని విమర్శించారు. అనంతరం అధికారం చేపట్టిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అలాగే కొనసాగించారని, చంద్రబాబు నాయుడు కంటే ఒక అడుగు ముందుకు వేసి అదానితో సెఖీ ఒప్పందాలు చేసుకొని కొత్తగా స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని తీసుకుని వచ్చారని విమర్శించారు. అందుకోసమే ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించారని ఘాటుగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో తండ్రి కొడుకులు చంద్రబాబు, లోకేష్ ఇద్దరు కలిసి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారన్నారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చిన ఈ మహానుభావులు అధికారములోకొచ్చిన ఆరు నెలల లోపే జగన్మోహన్ రెడ్డి ఏ మీటర్లు అయితే ప్రజలకు పెట్టాడో అవే స్మార్ట్ పీటర్లను అదే ట్రూ ఆఫ్ చార్జీలను తిరిగి ప్రవేశపెట్టారని, ఈ 11 నెలల కాలంలో 15 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోకారని ధ్వజమెత్తారు. ఇంతకంటే దుర్మార్గమైన పని మరొకటి ఉండదని వారు ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం స్మార్ట్ మీటర్ల పెట్టే విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, షకీ ఒప్పందాలను రద్దు చేయాలని అదానీ, జగన్మోహన్ రెడ్డి పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వామపక్షాలు ఇతర రాజకీయ పార్టీలను కలుపుకొని మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు విద్యుత్ ఉద్యమ అమరవీరుల సాక్షిగా మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, ఆనంద్ బాబు, గురు శేఖర్, సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం, మునెప్ప, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి




మనగళం, కర్నూలు సిటీ : ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణం యాజమాన్యాలు యూరియా కొరత సృష్టించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణం అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకొని ,దుకాణాలను సీజ్ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ అధికారి జగదీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం.సత్యన్న మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు సరుకు ఒకచోట మరొకచోట గోడౌన్లలో యూరియాను నిలువ ఉంచుతున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు కేవలం ఫర్టిలైజర్ దుకాణాల మీద మాత్రమే దాడులు నిర్వహిస్తున్నారన్నారు. దుకాణ యాజమాన్యాలు మరొకచోట గోడౌన్లలో యూరియాను నిల్వ ఉంచారని, వాటిపై తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు నాయకులు బాలరాజు, జబాబు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు ఎం.నరసన్న తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

ఆర్థికానికి ప్రమాద ఘంటికలు

తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉద్యోగుల తొలగింపు అంటే ఆర్థిక సవాళ్లు లేదా పని లేకపోవడంవల్ల ఉద్యోగులను పని నుండి తీసివేయడం. ఈ భావన 1980 -90లలో వాటాదారుల విలువను పెంచడానికి ఖర్చు తగ్గించే వ్యూహంగా, విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చినప్పటికీ, ఉద్యోగుల తొలగింపులు తరచుగా అనిశ్చితిని సృష్టించడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం, ఉద్యోగుల ప్రేరణను, ధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటీవల కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఒత్తిళ్లు, పెట్టుబడిదారుల డిమాండ్లు, పునర్నిర్మాణం, కృత్రిమ మేధస్సు(ఎఐ), క్లౌడ్ కంప్యూటింగ్, స్థిరత్వం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల వైపు మారడం వల్ల ఉద్యోగుల తొలగింపులను అమలు చేస్తున్నాయి. భారతదేశంలో అతిపెద్ద ఐటి సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన శ్రామిక శక్తిని 2%(ది12,000 ఉద్యోగాలు) తగ్గిస్తోంది. అమేజాన్, మెటా, సిస్కోౌూఝఓశీఅ, వీఝ(10,000 ఉద్యోగ విరమణలు), సిస్కో కూడా తగ్గించుకున్నాయి. టెక్ సంస్థలతోపాటు, పిడబ్లుసి (ఐతీఱషవ ఔవ్‌వతీష్ట్రశీబంవ జశీశీజూవతీం) 1,500మంది అమెరికా ఉద్యోగులను తొలగించింది. రిటైల్, మీడియా (ఉదా., డిస్నీ, సిఎన్ఎస్), బయోటెక్ /ఫార్మా రంగాలు కూడా ఆర్థిక ఒత్తిళ్లు, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఏకీకరణ, వ్యూహాత్మక మార్పుల కారణంగా విస్తృతమైన కోతలను చవిచూశాయి. వీడియో గేమ్ పరిశ్రమ 2022 నుండి 2025 మధ్యకాలం వరకు 35,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను కోల్పోయింది. 2025 మొదటి ఐదు నెలల్లో అమెరికాలోనే దాదాపు 7,00,000 ఉద్యోగాలు పోయాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను సూచిస్తుంది. 2025లో కూడా టెక్ లేఆఫ్ బలంగా ఉంది, 2024తో పోలిస్తే ఎక్కువ ఉద్యోగాల తగ్గింపు ధోరణిని కొనసాగిస్తోంది. స్వతంత్ర ట్రాకర్ లేఆఫ్స్ ప్రకారం, గత సంవత్సరం 549 కంపెనీలలో 1,50,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు తొలగించబడ్డాయి. 2025లో ఇప్పటివరకు 22,000 కంటే ఎక్కువ టెక్ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు, ప్రతి నెలా తొలగింపులు జరుగుతున్నాయి. జనవరిలో 2,403 మంది, ఫిబ్రవరిలో 16,234 మంది, మార్చిలో 8,834 మంది, ఏప్రిల్‌లో 24,500 మంది, మేలో 10,397 మంది, జూన్‌లో 1,606 మంది, జులైలో 16,142 మంది ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటనలు ఉన్నాయి. ఈ వివరాలు టెక్ రంగంలో కొనసాగుతున్న అస్థిరతను నొక్కి చెబుతున్నవి. ఆకస్మిక తొలగింపులు ఉద్యోగులకు మాత్రమే కాకుండా చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి. తరచుగా కార్మికులకు ఆర్థిక అస్థిరత, ప్రయోజనాల నష్టం ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కెరీర్ అంతరాయాలు సర్వసాధారణం. ముఖ్యంగా విస్తృతమైన కోతలను ఎదుర్కొంటున్న పరిశ్రమలలో, వ్యక్తులు తక్కువ జీతం లేదా సంబంధం లేని ఉద్యోగాలలోకి బలవంతంగా పంపబడతారు. కంపెనీలు కూడా తమంతట తాముగా ప్రతిష్ఠకు నష్టం, ఉత్పాదకత కోల్పోవడం, మిగిలిన సిబ్బందిలో తక్కువ నైతికత, చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవచ్చు. విస్తృత స్థాయిలో ఉద్యోగుల తొలగింపులు అధిక నిరుద్యోగానికి, వినియోగదారుల ఖర్చు తగ్గడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించడానికి దోహదం చేస్తాయి. ఫలితంగా మార్కెట్ అస్థిరత కూడా ఉండవచ్చు, సామాజికంగా ఉద్యోగుల తొలగింపులు అసమానతను తీవ్రతరం చేస్తాయి. ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. బలమైన కార్మిక రక్షణలు, నియంత్రణ సంస్కరణల కోసం ఆందోళనలు రేకెత్తిస్తాయి. 2025లో భారతదేశం ముఖ్యంగా టెక్, స్టార్టప్ సమాచారం, సాంకేతికత (ఐటి) సేవల రంగాలలో గణనీయమైన తొలగింపులను చవిచూసింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, ఎఐ ఆధారిత ఆటోమేషన్, నిధుల కొరత కార్పొరేట్ పునర్నిర్మాణం కారణంగా ఇది జరిగింది. సమాచారం, సాంకేతికత (ఐటి), సాఫ్ట్‌వేర్ సేవలలో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 12,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించింది -ఇది ఇప్పటివరకు అతిపెద్ద తగ్గింపు అయితే ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్ఎల్‌సి) సంస్థలు టెక్ మార్జిన్ ఒత్తిళ్లు, ప్రపంచ ఒప్పందాలను ఆలస్యం చేయడం వల్ల నియామకాలను తగ్గించాయి లేదా సిబ్బందిని తొలగించాయి. పునర్నిర్మాణంలో భాగంగా కాగ్నిజెంట్ ఇండియా కూడా మిడిల్-మేనేజ్‌మెంట్ నియామకాలను తగ్గించింది. ప్రధాన నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్టార్టప్ వ్యవస్థ ఆగస్టు 2025 నాటికి 17,000 కంటే ఎక్కువ తొలగింపులను చూసింది. బైజుస్, ఓలా ఎలక్ట్రిక్, జొమాటో (బ్లింకిట్), ఉడాన్, మీషో, షేర్‌చాట్, అనాకాడెమీ వ్యాపార పునర్వ్యవస్థీకరణ కారణంగా ఉద్యోగ కోతలు విధించాయి. ఫిన్‌టెక్‌లో, పెటిఎం, రేజర్‌పే, ఫోన్‌పే ముఖ్య కార్యకలాపాలు, బ్యాకెండ్లలో సిబ్బందిని తొలగించాయి. వీటిని తరచుగా ఎఐ భర్తీ చేసింది. రిటైల్, ఇ-కామర్స్‌లో, రిలయన్స్ రిటైల్, ఫ్యూచర్ గ్రూప్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా వంటి సంస్థలు విస్తృత ఖర్చు, వ్యూహాత్మక సర్దుబాట్లలో భాగంగా బ్యాకెండ్ నియామకాలను నిశ్శబ్దంగా తగ్గించాయి. ఆర్థిక అనిశ్చితి, తరచుగా కార్పొరేట్ పునర్నిర్మాణాలు జరిగే సమయాల్లో, ఉద్యోగులు తమ వృత్తిపరమైన భవిష్యత్తును కాపాడుకోవడానికి చురుకైన కెరీర్ రక్షణ వ్యూహాలను అవలంబించడం చాలా అవసరం. ముఖ్యంగా, ఎఐ, సైబర్ సెక్యూరిటీ, క్లీన్ టెక్, డీప్ టెక్ వంటి అధిక- వృద్ధి రంగాలు చురుకుగా నియామకాలను కొనసాగిస్తున్నాయి, శిక్షణ, కెరీర్ పరివర్తనకు ఆశాజనకమైన మార్గాలను అందిస్తున్నాయి.

## సున్నిపెంట లో ఘనంగా సి. ఆర్. యూత్ వినాయక చవితి వేడుకలు



మనగలం,సున్నిపెంట : వినాయక చవితి పర్వదిన వేడుకలను కులం మతం తో సంబంధం లేకుండా అందరు కలిసి శ్రీశైలం మండల పరిధిలో ఘనంగా ప్రారంభించారు. శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టులోని ఆయా గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. సున్నిపెంటలో 5 రోజుల పాటు గణనాథులకు పూజలు చేస్తారు,,,,, సి. ఆ ర్, యూత్, కళ్యణ్, మహి, సాయి, పవన్, మోహన్, మనోజ్, అజ్జు, మని, భార్గవ్, తిరుపతి, చంద్రశేఖర్, అంజి, కిషోర్, వంశీ, కాశీ, ఖాజా, ముసు, సూర్య, ప్రమోద్, పండు (బుల్లెట్ ), భూషణం, శివ బ్రహ్మం, గణేష్ నిమజ్జనం ఆదివారం శ్రీశైలం డ్యాం దిగువన గల కృష్ణానదిలో నిమజ్జనం చేయనున్నారు.......



## వినాయక విగ్రహాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా

మనగలం, పత్తికొండ పట్టణంలోని సవారమ్మకాలనీ(ఇడియట్స్ యూత్), బుల్స్ అండ్ ఛాలెంజ్ కోరమండల్ , లక్కీ రాయల్స్ యూత్ కుమ్మరి వీధి, లక్ష్మీ టాకీస్, సిద్ధార్థ యూత్, ఎస్సీ కాలనీ మారెమ్మ గుడి, యశోద గార్డెన్స్ లో చాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో పలు కాలనీలలో వినాయక మండపాల దగ్గర వైయస్సార్ పార్టీ నాయకులతో కలిసి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో రైతులు బాగా ఉండాలని వినాయకున్ని ప్రార్థించారు..

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ స్త్రీ శక్తి ర్యాలీ ఘన విజయం

- పదివేల మంది స్త్రీశక్తి మహిళలతో ర్యాలీ
- మహిళలతోకిక్కిరిసిన పాత బస్టాండ్
- ఉచిత బస్సు ప్రయాణం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్న మహిళలు
- ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణం అంటున్న మహిళలు



మన గళండోన్ పట్టణంలో సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ శక్తి పథకం క్రింద, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు దాదాపు 10,000(పదివేల) మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమైక్యాంధ్ర కట్ట వద్ద సభ కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్ కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ప్రజలకు హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు కావడంతో అవి రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయి. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలలో ఐదు పథకాలను విజయవంతంగా అమలు చేశారు. అందుకే ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను ఘనంగా జరుపుకుంటున్నాం" అని అన్నారు.




సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అమలు అవుతున్న ముఖ్యమైన పథకాలు:

వృద్ధులకు నెలకు ?4000 పెన్షన్

ప్రతి సంవత్సరం మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

తల్లికి వందనం పథకం

రైతులకు అండగా అన్నదాత సుఖీభవ

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి)

ఇప్పటికే ఈ ఐదు పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలందరికీ ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే వీలు కల్పించడం గొప్ప నిర్ణయం అని అభివర్ణించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు, ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మరింత గౌరవాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. స్త్రీ శక్తి విధానాన్ని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం ద్వారా అమలు చేస్తోంది. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, అలాగే ట్రాన్స్ జెండర్లు కూడా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని పొందుతున్నారు. మొత్తం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతం ఉన్న ఐదు రకాల బస్సుల్లో %-% పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు చూపించడం సరిపోతుంది. బస్సులో ఎక్కిన వెంటనే మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేయబడతాయి. ఆ టికెట్లపై ప్రత్యేకంగా స్త్రీ శక్తి అనే ముద్రణ ఉంటుంది. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా, వాటిలో 8,458 బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఈ పథకం కోసం ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.162 కోట్ల భారం పడుతుంది. సంవత్సరానికి ఇది సుమారు రూ.1,942 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది అని తెలిపారు. ప్రతిరోజూ రాష్ట్ర వ్యాప్తంగా సగటున 25 లక్షల మహిళలు, బాలికలు ఈ స్త్రీ శక్తి ఉచిత ప్రయాణ పథకం ద్వారా లబ్ధి పొందబోతున్నారు. ఇది మహిళలకు ఆర్థికంగా మేలు చేయడమే కాకుండా, వారి ప్రయాణ అవసరాలను తీరుస్తూ, నిజమైన సాధికారత వైపు తీసుకువెళ్తుంది" అనంతరం డోన్ మెప్మా అర్బన్ పరిధిలోని 296 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250.75 కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడినాయి. అలాగే డోన్ రూరల్ పరిధిలోని 1122 స్వయం సహాయక సంఘాలకు రూ.104.34 కోట్ల రూపాయలు విడుదల అయినా మెగా చెక్కును సంబంధిత మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు దోహదం చేస్తాయి అని తెలిపారు. చివరిగా ప్రతిజ్ఞ చేసి సభను విజంతంగా ముగించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల






మన గళంబేతంచర్ల మండలంలోని రంగాపురం గ్రామంలో నిర్మించబడిన నూతన గ్రంథాలయ భవనాన్ని గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయం ప్రారంభం కావడంతో గ్రామ యువత, విద్యార్థులకు పాఠశాల, కళాశాల విద్యలో మరియు పోటీ పరీక్షల సన్నాహకంలో విశేషంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి, విద్యా ప్రోత్సాహానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు సద్వినియోగం చేసుకుంటే ఈ గ్రంథాలయం గ్రామ అభివృద్ధికి, విజ్ఞాన వికాసానికి ఒక ప్రధాన కేంద్రమవుతుందని ఎమ్మెల్యే నమ్మకం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉన్నం ఎల్లనాగయ్య , టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి



మనగళం, కర్నూలు సిటీ : గణపయ్యను భక్తిశ్రద్ధలతో దర్శించుకుని దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని బీజేపీ నేత వేల్పుల గోపాల్ పిలుపునిచ్చారు. న శ్రీవినాయక అమరావతేశ్వర దేవాలయంలో గణేష్ మహోత్సవ కేంద్రసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్యను నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద సినిమా పాటలు కాకుండా భక్తి పరవశమైన భక్తి పాటలు వినిపించాలని ఈ సందర్భంగా వేల్పుల గోపాల్ సూచించారు. కార్యక్రమంలో బెస్తఈరన్న, కోటియాదవ్, రఘునాథ్ సింగ్, శ్రీనాథ్ రెడ్డి, తిరుమలేష్, మహర్షి, మహేంద్ర, హర్ష, ఆనంద్, మురళికృష్ణ, ఈశ్వర్, రవిచౌదరి, గణేష్, చిన్న, నాగరాజు, విజయ్, అకిమ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలను సాధిస్తాం




మనగళం, ఎమ్మిగనూరు : 2000 సంవత్సరం ఆగస్టు 28 బషీరాబాద్ లో జరిగిన కాల్పులలో బాలస్వామి, సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిలు అమరులైన సందర్భంగా వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పంపన గౌడ్ అధ్యక్షతన ప్రతిజ్ఞ దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు పి. గోవిందు, రాజు, రంగన్న మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 2022లో విద్యుత్ సంస్కరణలను అమలు చేసింది అన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా ప్రజలు, రైతులు, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు అందరిపై విపరీతమైన విద్యుత్తు చార్జీలను పెంచుతూ ట్రూ అప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేయటానికి తీవ్రంగా ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అనేక రకాల మోయలేని భారాలను ప్రజలు భరించలేక ప్రభుత్వాలను నానా రకాల శాపనార్థాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరలా స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు విద్యుత్ చార్జీలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల వాగ్దానం సందర్భంగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాయన్నారు. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎన్నికల వాగ్దానాలలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గతంలో సిఖి ఒప్పందాన్ని రద్దు చేయాలని కోర్టులో కేసులు వేశారని తెలిపారు. మాజీ సీఎం పై ఎందుకు చర్య తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ బారాలను ప్రజలపై వేయడంలో గత ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం దొందు దొందే అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలపై వేసిన విద్యుత్ భారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని, కొత్త స్మార్ట్ మీటర్లు ఇండ్లకు బిగించరాదని, ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులు రాముడు, తిమ్మ గురుడు, ప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అబ్దుల్లా, లక్ష్మీ నరసయ్య, సురేష్, కృష్ణ, కాళప్ప, వీరేష్ మాలిక్, శ్రీరాములు, జబ్బార్, రాజీవ్, మోజెస్, రవి పాల్గొన్నారు.

## 75% సబ్సిడీపై మేలైన పశుగ్రాస విత్తనాలను రైతులకు పంపిణీ చేయండి డాక్టర్ ఆర్ నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ సిబ్బందికి ఆదేశం



మన గళండోన్ పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాల సమావేశ మందిరంలో ప్రాంతీయ పశువైద్యశాల పరిధిలో పనిచేయుచున్న సిబ్బందికి డాక్టరు ఆర్ నాగరాజు మాసపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనే సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున 75% సబ్సిడీపై మేలైన పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులకు పంపిణీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ యొక్క విత్తనాలను పశు వైద్యశాలలో మరియు రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జొన్న మొక్కజొన్న రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. సి ఎస్ హెచ్ 24 జొన్నారకం ఐదు కేజీల ప్యాకెట్టు పూర్తి ధర 460 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ345 రూపాయలు రైతులు చెల్లించాల్సిన ధర 115 రూపాయలు మాత్రమే ఆఫ్రికన్ టాల్ మొక్కజొన్న రకం ఐదు కేజీల ప్యాకెట్లు పూర్తి ధర 340 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ 25 రూపాయలు రైతు చెల్లించవలసిన ధర కేవలం 85 రూపాయలు మాత్రమే పేయదూడల ఉత్పత్తి పథకం ఈ పథకంపై పాడి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సిబ్బంది%ఎఱ% ఆదేశించారు. లింగ నిర్ధారిత వీర్యము సూది ధరను ఇప్పుడు 150 రూపాయలు మాత్రమే




కాబట్టి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. మరియు అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజుకు ఆయన చేసే సేవలు గుర్తించి ప్రభుత్వం వారు ఉత్తమ సేవలకు గాను ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం నా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మరియు కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా వారు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ పద్మావతి డాక్టర్ గౌసియా బేగం పేరా సిబ్బంది మహమ్మద్ రఫీ నాగలక్ష్మి దేవి ఏ హెచ్ ఏ నవ్య రామాంజనేయులు గోపాలమిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్ల వ్యతరేకంగా పోరాడుతాం సిపిఎం







మన గళం గూడూరు : కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా పోరాడుతామని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే ,మోహన్ అన్నారు విద్యుత్ పోరాట అమర వీరుల సంస్కరణ సభ సందర్భంగా విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, సర్ చార్జీల పేరుతో అధిక వసూళ్లకు వ్యతిరేకంగా పోరాడుతామని గూడూరు బస్టాండ్ లో సిపిఎం పార్టీ ఆధ్వరంలో సిపిఎం నాయకులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే మోహన్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన నాటి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను చేసి విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ప్రయత్నాలు చేస్తే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాద్ బషీరాబాద్ లో వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని ఆ పోరాటంలో ముగ్గురు (రామకృష్ణ,బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి,) మరణించారని, నేటికీ 25 సంవత్సరాలు పూర్తయిందని చనిపోయిన వారి పోరాట వలన 20 సంవత్సరాల వరకు ఏ ప్రభుత్వాలు కూడా విద్యుత్ సంస్కరణలు చేయడానికి సాహసించలేదని గత వైసిపి ప్రభుత్వం సర్చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, ఇలా రకరకాల చార్జీల పేరుతో ప్రజలపై అధిక విద్యుత్ భారాలు వేసి వసూలు చేసిందని ఈ విద్యుత్ బారాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని దీంతోపాటు అదాని కంపెనీతో ఒప్పందం చేసుకొని విద్యుత్తును అదాని కంపెనీకి ప్రైవేట్ పరం చేయడానికి పూనుకున్నదని అందులో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నాలు చేసిందని, అందుకే ప్రజలు వైసిపి ప్రభుత్వం ఇంటికి పంపించిందని, నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా విద్యుత్ సర్చార్జిలను తగ్గిస్తుందేమోనని ఆశపడ్డ ప్రజలకు అడియాశలే మిగిల్చిందని, ఈ కూటమి ప్రభుత్వం కూడా విద్యుత్తును అదాని కంపెనీకి అప్పగించడానికి ప్రయత్నిస్తున్నదని, అందులో భాగంగానే విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇండ్లకు బిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నదని, ప్రభుత్వాలు మారిన ప్రజలపై విద్యుత్ ధరలు మాత్రం తగ్గడం లేదని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలం తగ్గించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయకపోతే 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో సిపిఎం పార్టీగా ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దానమన్న, కొమ్మురాజు, కృప, నాగేష్, సురేష్, చిన్న రాజు, హమాలి సంఘం నాయకులు చిరంజీవి, పెద్ద సుధాకర్, ప్రభుదాస్, ఏసేపు, అబ్రహం, చిన్న సుధాకర్, సురేష్, కోళ్ల రవి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెండి కూడా బంగారం లెక్కనే.. అమల్లోకి రానున్న కొత్త రూల్స్..

మనగళం, కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి ఆభరణాలకు కూడా బంగారం మాదిరిగానే హాల్‌మార్కింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం కస్టమర్లు కొనుగోలు చేసే వెండికి స్వచ్ఛత హామీ ఇవ్వడం. ప్రస్తుతానికి ఈ హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంటుంది. అంటే వినియోగదారులు కోరుకుంటే హాల్‌మార్క్ చేసిన వెండిని కొనుగోలు చేయవచ్చు లేదా హాల్‌మార్క్ లేని వెండిని కూడా కొనవచ్చు. అయితే భవిష్యత్తులో ఇది తప్పనిసరి అయ్యే అవకాశాలు లేకపోలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం విషయంలో హాల్‌మార్కింగ్ తప్పనిసరి అయినట్లే, వెండికి కూడా ఇదే విధానం అమలులోకి రావచ్చని భావిస్తున్నారు. హాల్‌మార్కింగ్ వల్ల వెండి ఆభరణాల ధరలు పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే దీని వల్ల ధరలపై ప్రత్యక్ష ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. కానీ వినియోగదారుల్లో నాణ్యత పట్ల విశ్వాసం పెరిగి, హాల్‌మార్క్ చేసిన వెండికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. హాల్‌మార్క్ అనేది వినియోగదారుడు కొనుగోలు చేస్తున్న వెండి ఎంత స్వచ్ఛమైనదో తెలియజేసే ఒక ప్రామాణికత ముద్ర. ఇది కొనుగోలులో మోసం జరిగే అవకాశాలను తగ్గించి, వినియోగదారులు తమ డబ్బుకు పూర్తి విలువ పొందేలా చేస్తుంది.

## పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

– నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని పలు కాలనీలలో అభివృద్ధి నోచుకోని పార్కులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి, పార్కుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. సి. క్యాంప్ ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ పార్క్, మద్దూరి నగర్ పార్క్, బిర్లా కాంపౌండ్ పార్క్, వీనస్ కాలనీ పార్క్–2 (ఖేలో ఇండియా), ప్రేం నగర్ పార్క్, ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ పార్క్, ఎల్ఐసి కాలనీ పార్క్‌లను కమిషనర్ అధికారులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. నగరపాలక సాధారణ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) ఫండ్స్, పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) నిధులతో ఆరు పార్కుల అభివృద్ధి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ఎన్‌క్యాప్ నిధులతో డివైడర్లపై పచ్చదనం పెంపు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పౌరులు విహరించడానికి, పిల్లలు ఆడుకోవడానికి అనువుగా పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, శుభ్రత వంటి అంశాలపై అధికారులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా "ఖేలో ఇండియా" ప్రతిపాదనల కింద వచ్చే పార్కులు, స్టేడియంలను త్వరితగతిన అభివృద్ధి చేయాలని కమిషనర్ ఆదేశించారు. పార్కులు, స్టేడియంల అభివృద్ధి ద్వారా కర్నూలు నగరం మరింత అందంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరమైన వాతావరణం కలిగిన నగరంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్.ఇ. శేషసాయి, ఎం.ఈ. మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏ.డి. విజయలక్ష్మి, డి.ఇ.ఈ. గంగాధర్, క్రిష్ణలత, గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఏ.ఈ. భాను తదితరులు పాల్గొన్నారు.

## జిఐఎస్, ఐజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్ (ఐజిఆర్ఎస్), జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జిఐఎస్) వివరాల ఆధారంగా ఆస్తి పన్ను మదింపు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెవెన్యూ విభాగం సిబ్బంది, అడ్మిన్‌లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ%ౌ% నగరంలోని ఆస్తి పన్ను మదింపు ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతను సాధించడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించాలన్నారు. ఇందుకోసం ఐజిఆర్ఎస్ (ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) ద్వారా రిజిస్ట్రేషన్ల ఆధారంగా ఆస్తి వివరాలను పునః పరిశీలించి, ఆస్తి పన్నును సవరించాలన్నారు. అలాగే జిఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) ద్వారా భౌగోళిక సమాచారం, స్థల వివరాలు సమన్వయం చేసి ఆస్తి మదింపులో తప్పులు రాకుండా చూడాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది ఈ పద్ధతులపై పూర్తి అవగాహనతో కర్తవ్యనిష్ఠతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. నగర ఆదాయం పెరగడానికి ప్రతి ఆస్తి సరిగ్గా రికార్డు చేయబడాలని, పన్ను వసూళ్లు సమర్థంగా జరగాలని స్పష్టం చేశారు. నగరంలో సుమారు 8 వేల దరఖాస్తులు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే, గతంలో వేలంపాటకు పెట్టినప్పటికీ ముందుకు రాని దుకాణాల విషయమై చర్యలు తీసుకోవాలని, వాటికి మరమ్మతులు, వసతులు కల్పించి మళ్లీ వేలంపాటకు పిలవాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఓ జునైద్, వాజీద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించిన జేసీ

మనగళం, కర్నూలు సిటీ : మెగా డీఎస్సి-2025 నిర్వహణలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కేంద్రాలను గురువారం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నవ్య సందర్శించారు. విద్యాశాఖ రాష్ట్ర అధికారులు ప్రతాప్ రెడ్డి, అబ్రహం, కర్నూలు జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ నంద్యాల జిల్లా విద్యాధికారి జనార్దన్ రెడ్డిలతో కలసి రాయలసీమ విశ్వవిద్యాలయంలోని ఆరు కేంద్రాలను, అలాగే వెంకటేశ్వర బీఈడీ కాలేజీ,శ్రీనివాస బీఈడీ కాలేజీ లోని వెరిఫికేషన్ కేంద్రాలను పరిశీలించారు. వెరిఫికేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం ఏ ఏ ప్రమాణాలు పాటిస్తున్నారన్న విషయాలపై అధికారులతో చర్చించారు. క్యాస్ట్ సర్టిఫికెట్ ధ్రువీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆన్లైన్ విధానంలో ప్రక్రియ మరింత వేగమతం అవ్వాలని, ఆలస్యమయ్యేందుకు అవకాశం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలపై ప్రత్యేక దృష్టి సారించి అనుకున్న సమయంలో పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సర్టిఫికెట్ ధ్రువీకరణ సందర్భంగా అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా అధిగమించాలనే విషయాలపై విద్యాశాఖ అధికారులు వెరిఫికేషన్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ వేగవంతమయ్యేందుకు ఇంటర్నెట్, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెరిఫికేషన్ బృందాలన్నీ సమష్టిగా కృషి చేయాలని, అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు. తొలిరోజు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని,



ఎప్పటికప్పుడు సమస్యలను అధిగమించి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

# శ్రీశ్రీశ్రీ రుద్ర వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో అన్ని పురవీధులలో దాదాపుగా 150 పైగా గణనాథులు కొలువుతీరి పూజలు అందుకుంటున్నారు గురువారం రోజు మధ్యాహ్నం పాత బస్టాండ్ దగ్గర సంత మార్కెట్ నందు వినాయక చవితి సందర్భంగా కొలువుతీరిన శ్రీ శ్రీ శ్రీ రుద్ర వినాయక ఉత్సవ కమిటీ వారు వినాయక చవితి రెండో రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని సేవించి వారి ఆశీస్సులు పొందుతున్నారు ఆ తర్వాత కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్వామి ప్రసాదం స్వీకరిస్తున్నారు యువత ముందుండి నడిచి అన్ని కార్యక్రమాలు చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులకు తావివ్వకుండా తమ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు కోడుమూరు పురవీధుల్లో అన్ని మండపాలలో కొలువుతీరిన గణపయ్యలను కుటుంబ సమేతంగా భక్తులు వచ్చి వారి వారి మొక్కలను తీర్చుకుంటున్నారు అన్నదానానికి కాలనీవాసులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించి గణనాయకుని ఆశీస్సులు పొందుతున్నారు కులమత బేధం లేకుండా అందరూ కలిసి వినాయక చవితి పండుగను వైభవంగా



జరుపుకుంటున్నారు మండపాల దగ్గర భక్తి భావంతో భజన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసుకున్నారు శ్రీశ్రీశ్రీ రుద్ర వినాయక ఉత్సవ కమిటీ కార్యక్రమంలో గణేష్ గౌడ్, విజయ్ వినయ్నాయుడు, అభి మురళి రెడ్డి, మలి, మల్లికార్జున, వెంకటేష్, శబీర్, రఘు,రాకేశ, వెంకీ, సాయి, దినేష్ స్థానిక భక్తులు పాల్గొన్నారు



# విద్యుత్ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన అమరవీర్ల కు జోహార్లు




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్ కూడలి నందు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమాల్లో అసువులు బాసిన వారి ఆశయాలను కొనసాగిస్తామని స్థానిక సిపిఐ నాయకులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు 2000 సంవత్సరంలో విద్యుత్ వ్యతిరేకంగా పోరాడి మరణించిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో సిపిఐ పార్టీ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణ, రాజు, మాధవస్వామి, శేషుకుమార్, చిన్నరాముడు, మునిస్వామి,రంగస్వామి, సులోచనమ్మ,కాటేన్నగారి లక్ష్మీదేవి, మునిస్వామి, బాబురావ్, హనుమంతు, ఈశ్వరయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు

# పేద ముస్లిం మైనారిటీ మహిళలకు చేయూత



మనగళం, కర్నూలు సిటీ : మంత్రి టీజీ భరత్ సహకారంతో మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ, కర్నూల్ ఆధ్వర్యంలో స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ చేతుల మీదుగా తొమ్మిది మంది పేద ముస్లిం మైనారిటీ మహిళలకు రూ.3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరి మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. మహమ్మదీయ వక్ఫ్ కాంప్లెక్స్ కేర్ కమిటీ నూతనంగా ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే పేద ముస్లిం మైనారిటీ మహిళలకు నేడు ఆర్థిక సాయం అందజేయడం, అంతకముందు బాడీ ఫ్రీజర్లు అందజేయడం హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఇబ్రహీం, సభ్యులు మున్నాఫ్, రమ్మీ మహబూబ్ మరియు మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

# యూరియా సమస్య తలెత్తకూడదు

మనగళం, నంద్యాల : జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పుష్కలంగా ఉందని ఎక్కడ కూడా యూరియా సమస్య తలెత్తకూడదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్, ఎంఐ ట్యాంకులు, గ్రౌండ్ వాటర్, పీఎం- కుసుమ్ కు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్లు, సానుకూల ప్రజా దృక్పథం, యూరియా లభ్యత, ధర నిర్ణయం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ యూరియాను అధిక ధరలకు విక్రయించినట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంటలకు ఎక్కువ మోతాదులో యూరియా వాడకూడదని అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు కాలువలలో పూడిక తీత తదితర పనులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు నీటి సంరక్షణ పనులను విరివిగా చేపట్టాలన్నారు. పెన్షన్ల సమస్యపై లబ్ధిదారులతో సానుకూలంగా మానవతా దృక్పథంతో మాట్లాడి లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లాలో వంద శాతం భూ సమస్యలు పరిష్కరించేందుకు




**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా భూ సమస్యలు వస్తుంటాయని వీటిపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు





మనగళం, కర్నూలు సిటీ : వినాయక ఉత్సవాల్లో భాగంగా బొజ్జగణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. జిల్లా కేంద్రం కర్నూలులో వీధివీధిలో గణపయ్య విగ్రహాలు వెలిశాయి. మండపాల్లోని గణపయ్యలను భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. గణేష్ మండపాలు భక్తులతో కిటకిటలాడాయి. రాజకీయ ప్రముఖులు, కుల, ప్రజా సంఘాల నాయకులు గణపయ్యను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. చిత్తారి వీధి రాంబొట్ల దేవాలయం దగ్గర గణనాథుని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, యువ నాయకుడు ఎస్వీ జనక్ దత్తా రెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా కాలనీలకు సంబంధించిన ధాతలు అన్నదానానికి తమవంతు సహకారం అందజేశారు. ప్రతి గణేష్ మండపం వద్ద అన్నదానం చేశారు. కలెక్టరేట్ మీడియా ఎదుట ఏర్పాటు చేసిన వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు అధ్యక్షతన మంగళవారం పాత్రికేయ గణపతి దగ్గర అన్నదానం చేశారు.

# 29న నిర్వహించాల్సిన మంత్రుల సమావేశం రద్దు

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా, మండలాలు, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులకు సంబంధించి ఈ నెల 29 న నిర్వహించాల్సిన మంత్రుల సమావేశం రద్దు అయ్యిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ నిర్వహించాల్సిన సమావేశం రద్దు అయ్యిందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు గమనించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# 2038 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్..!



మనగళం, 2038 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 34.2 ట్రిలియన్ డాలర్ల +ఞూతో? ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించవచ్చని, 2030 నాటికి కొనుగోలు శక్తి సమానత్వం పరంగా 20.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 2030 తర్వాత, భారత్ అమెరికా 2028-2030లో వరుసగా 6.5 శాతం, 2.1 శాతం సగటు వృద్ధి రేటును కొనసాగిస్తే ×వీఖీ అంచనాల ప్రకారం 2038 నాటికి భారతదేశం ూూా పరంగా అమెరికా ఆర్థిక వ్యవస్థను అధిగమించవచ్చు. ఈ నెల ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాతో పాటు భారతదేశాన్ని 'డెడ్ ఎకానమీ' అని అభివర్ణించారు. కానీ, వాస్తవ లెక్కలు చూస్తే 2028 నాటికి మార్కెట్ మారకం రేటు పరంగా భారత్ జర్మనీని అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కూడా అంచనా. తగిన ప్రతిఘటనలతో ఎంపిక చేసిన భారతీయ దిగుమతులపై అమెరికా విధించే అధిక సుంకాల ప్రతికూల ప్రభావాన్ని భారతదేశం వాస్తవ %+ఞూ% వృద్ధికి దాదాపు 10 బేసిస్ పాయింట్లకు పరిమితం చేయగలదు. ప్రపంచంలోని ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ అత్యంత డైనమిక్‌గా ఎదుగుతోందని, అధిక పొదుపు, పెట్టుబడి రేట్లు, అనుకూలమైన జనాభా, స్థిరమైన ఆర్థిక స్థితి వంటి బలమైన ఆర్థిక పునాదులతో భారత్ ఎదుగుతోందని %జ్% ఎకానమీ వాచ్ ఆగస్టు 2025 సంచిక తెలిపింది. సుంకాల ఒత్తిళ్లు, వాణిజ్యం మందగించడం వంటి ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్ స్థితిస్థాపకత దేశీయ డిమాండ్‌పై ఆధారపడటం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలలో సామర్థ్యాలను పెంచడం నుండి ఉద్భవించిందని అది తెలిపింది.

# ఘనంగా వినాయక చవితి పర్వదిన వేడుకలు





– నగరూరు వారింట..స్వామికి ప్రత్యేక పూజలు

(మన గళం,కర్నూలు న్యూసిటి) : కర్నూలు నగరంలో వినాయక చవితి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగరంలో ఉన్న కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి నివాసంలో,ఆమె తనయుడు,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర,కోడలు టి.హిమబింధు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విఘ్న వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం సుమన్ టీవీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. కల్లూరు మండలం నాగలాపురం గ్రామంలోనూ వినాయక చవితి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ,యా కార్యక్రమాల్లో సుమన్ టీవీ కర్నూలు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ ఎన్.కిరణ్ కుమార్, సీనియర్ కరెస్పాండెంట్ యస్.బి.నందకిషోర్, హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్ ఇంఛార్జ్ వేముల శివశెట్టి, రిపోర్టర్ కిషోర్,కెమెరామెన్లు నాగబాబు, వికాస్ రాజ్,వీడియో ఎడిటర్లు మదనపల్లె రామాంజనేయులు,హర్షవర్ధన్, సివిల్ ఇంజనీర్ శివ, హీరా ఇన్ సిబ్బంది,కల్లూరు మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు పర్ల శివ, శ్రీనివాసులు,రాజేశ్వరి,పాల్,మహేంద్ర,రాజేష్,బండారి వెంకటేష్ .బండారి సురేష్ .బండారి మహేశ్. బండారి సుంకన్న.తెలుగు పవన్ .తెలుగు రాంమోహన్ .తలారి



సురేష్ .తుపటి మోహన్ .తలారి పురుషోత్తం .హరి కృష్ణ . తెలుగు రఘు . హేమంత్ .సురేంద్ర .తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి పూజలు చేసిన టీజీ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మండల పరిధిలోని ఈ తాండ్రపాడు వద్ద ఉన్న టిజిబి గ్రూప్ పరిశ్రమల్లో భాగమైన ఎస్ ఆర్ ఎ ఎ సి, ఎస్ ఆర్ హెచ్ హెచ్ ఎల్ పరిశ్రమలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను టీజీవి గ్రూపు సంస్థల అధినేతలైన రాజ్యసభ రాజ్యసభలు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరిశీలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైరల్ జ్వరం నుంచి పూర్తిగా కోలుకున్న శుభ్‌మన్ గిల్




మన గళం : యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ టోర్నమెంట్‌కు ముందు భారత క్రికెట్ జట్టుకు పెద్ద ఊరట లభించింది. కీలక ఆటగాడు, జట్టు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నాడు.కొంతకాలంగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న గిల్, ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి జట్టుతో చేరడానికి సిద్ధమయ్యాడు.ప్రస్తుతం మొహాలీలో ఉన్న గిల్, త్వరలోనే పూర్తిస్థాయి శిక్షణ ప్రారంభించనున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతనికి ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి, అతని పూర్తి సామర్థ్యాన్ని అంచనా వేయనున్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత అతను ఆసియా కప్ కోసం భారత జట్టుతో కలవనున్నాడు. కాగా, ఇదే అనారోగ్యం కారణంగా గిల్ దులీప్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతని స్థానంలో నార్త్ జోన్ జట్టుకు అంకిత్ కుమార్ నాయకత్వం వహిస్తున్నాడు.సెప్టెంబర్ 9వ తేదీ నుంచి యూఏఈలో ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటికే ఆగస్టు 19న 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. టోర్నీలో భాగంగా టీమిండియా సెప్టెంబర్ 10న యూఏఈతో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ నేపథ్యంలో కీలకమైన వైస్ కెప్టెన్ గిల్ కోలుకోవడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచే అంశం.

# నేనిప్పుడే రిటైర్ అవ్వను..

మన గళం : టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీ తన రిటైర్మెంట్‌పై వస్తున్న ఊహాగానాలకు ఘాటుగా స్పందించారు. క్రికెట్‌ను ఎంతో ఇష్టపడే తాను ఇప్పుడే ఆటకు వీడ్కోలు పలకే ఆలోచనలో లేనని ఆయన స్పష్టం చేశారు.ఆసియా కప్ 2025 జట్టులో చోటు దక్కకపోవడంతో షమీ భవిష్యత్తుపై వివిధ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే వాటన్నింటికీ చెక్ పెడుతూ, ఇంకా తనలో చాలా క్రికెట్ మిగిలి ఉందని షమీ ధైర్యంగా ప్రకటించారు.ఇటీవల ఓ క్రీడా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షమీ మాట్లాడుతూ, 'నా రిటైర్మెంట్‌తో ఎవరి జీవితం బాగుపడుతుంది? నేను ఎవరికి అడ్డుగా ఉన్నాను? ఆటపై నాకు విసుగు పుట్టిన రోజు నేనే తప్పుకుంటాను. కానీ ప్రస్తుతానికి అలాంటి పరిస్థితి లేదు. మీరు నన్ను జట్టులోకి తీసుకోకపోయినా, నేను కష్టపడటం ఆపను. అంతర్జాతీయ క్రికెట్‌లో కాకపోతే దేశవాళీ క్రికెట్‌లో ఆడతాను. ఎక్కడైనా ఆడుతూనే ఉంటాను. నాకింకా ఆ సమయం రాలేదు' అని స్పష్టం చేశారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను గెలవడమే తన ఏకైక కల అని షమీ ఉద్వేగంగా చెప్పాడు. 'నాకు ఆ ఒక్క కల మాత్రమే మిగిలి ఉంది. ప్రపంచకప్‌ను గెలిచే జట్టులో భాగమై కప్‌ను స్వదేశానికి తీసుకురావాలి. 2023లో మేము కప్‌కు చాలా దగ్గరగా వచ్చాం. వరుస విజయాలతో ఫైనల్‌కు చేరినా ఫైనల్‌లో ఓటమి చెందాం. అభిమానుల ప్రోత్సాహం మాలో ఎంతో స్ఫూర్తిని నింపింది. కానీ ఆ కల నెరవేరడం బహుశా నా అదృష్టంలో లేదు' అని 2023 ఫైనల్ ఓటమిని గుర్తుచేసుకుని ఆవేదన వ్యక్తం చేశాడు.గత రెండు నెలలుగా తన ఫిట్‌నెస్, నైపుణ్యాలపై తీవ్రంగా శ్రమిస్తున్నట్లు షమీ తెలిపాడు. బరువు తగ్గించుకోవడం, బౌలింగ్‌లో లోడ్ పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించానని, ఇప్పుడు పూర్తిస్థాయిలో బౌలింగ్ చేయగలనని చెప్పాడు. గతంలో గాయాల కారణంగా ఎదురైన ఇబ్బందుల నుంచి పాఠాలు నేర్చుకున్నానని, అందుకే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే ముందు కాస్త అసౌకర్యంగా అనిపించడంతోనే తప్పుకున్నానని వివరించాడు.

# ఆంధ్రా జట్టుకు వీడ్కోలు పలికిన విహారి



మన గళం : టీమిండియా క్రికెటర్ హనుమ విహారి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ క్రికెట్లో ఇప్పటివరకు ఆంధ్రా క్రికెట్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన హనుమ విహారి ఇకపై త్రిపుర జట్టుకు ఆడాలని నిర్ణయించుకున్నాడు.ఈ విషయాన్ని అతడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ఎంతో ఆలోచించిన మీదట ఈ నిర్ణయం తీసుకున్నానని, త్రిపుర జట్టుకు ప్రాతినిథ్యం వహించడం ద్వారా, తనకు మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం ఉంటుందని వివరించాడు. ఇప్పటివరకు తన ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రా క్రికెట్ సంఘానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని విహారి వెల్లడించాడు. అయితే, తన ఆకాంక్షలకు అనుగుణంగా అవకాశాలు అందిపుచ్చుకోవడం కోసం జట్టు మార్పు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ తాజా సవాలు పట్ల ఉద్విగ్నతతో ఉన్నానని, త్రిపుర జట్టుకు తన శక్తిమేర సేవలు అందించేందుకు నిబద్ధతతో శ్రమిస్తానని స్పష్టం చేశాడు. ఈ మేరకు ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. 31 సంవత్సరాల హనుమ విహారి టీమిండియా తరపున 16 టెస్టులాడి 839 పరుగులు చేశాడు. అందులో 1 సెంచరీ, 5 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక దేశవాళీ క్రికెట్లో ఇప్పటివరకు హైదరాబాద్, ఆంధ్రా క్రికెట్ జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. 131 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడిన విహారి 49.92 సగటుతో 9,585 పరుగులు చేశాడు. అందులో 24 సెంచరీలు, 51 అర్ధసెంచరీలు ఉన్నాయి.

# ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12.. విశాఖలో ఘనంగా ప్రారంభం

మన గళం : ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 ఆగస్టు 29 నుంచి విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభం కానుంది. గత 11 సీజన్లలో ఒక్కసారి కూడా ఛాంపియన్‌గా నిలవలేని తెలుగు టైటాన్స్, ఈసారి టైటిల్ సాధించాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది.గత సీజన్‌లో 22 మ్యాచ్‌లలో 66 పాయింట్లతో ఏడవ స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయిన టైటాన్స్, ఈసారి కోచ్ కృష్ణన్ కుమార్ హుడా నాయకత్వంలో బలమైన జట్టుతో సిద్ధమైంది. విశాఖపట్నం వేదికగా జరిగే ఈ సీజన్ ప్రారంభం, రాష్ట్ర క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపనుంది. తెలుగు టైటాన్స్ ఈ సీజన్‌లో కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. గత సీజన్‌లోని లోపాలను సరిదిద్దుకుని, జట్టు కూర్పులో కీలక మార్పులు చేసిన టైటాన్స్, రైడర్లు మరియు డిఫెండర్ల సమతుల్య కలయికతో బలంగా కనిపిస్తోంది. కోచ్ కృష్ణన్ కుమార్ హుడా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు, వ్యూహాత్మక ఆటతీరుపై దృష్టి సారించారు. ఈ సీజన్‌లో టైటాన్స్ ప్రదర్శన కీలక ఆటగాళ్ల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో జరిగే ఈ సీజన్ ప్రారంభ మ్యాచ్‌లు క్రీడాభిమానులకు ఉత్కంఠభరిత అనుభవాన్ని అందించనున్నాయి. సొంత గడ్డపై ఆడే తెలుగు టైటాన్స్‌కు స్థానిక ప్రేక్షకుల మద్దతు అదనపు బలంగా నిలవనుంది. లీగ్ ఆరంభంలోనే బలమైన ప్రదర్శనతో జోరు అందుకుంటే, టైటాన్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సీజన్‌లో ఇతర జట్లతో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, టైటాన్స్ జట్టు సమిష్టి కృషితో ముందడుగు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 ఈసారి దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులను ఆకట్టుకోనుంది. తెలుగు టైటాన్స్ టైటిల్




గెలవాలనే ఆకాంక్షతో ఉన్న ఈ సమయంలో, జట్టు ప్రదర్శనపై అందరి దృష్టి నెలకొంది. విశాఖపట్నంలో జరిగే తొలి మ్యాచ్‌లతో సీజన్ శుభారంభం కానుంది, మరియు తెలుగు టైటాన్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చరిత్ర సృష్టించాలని ఆశిస్తోంది.

# గంభీర్‌కు కోర్టులో చుక్కెదురు



మన గళం : టీమిండియా ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. కోవిడ్ కాలంలో మందుల అక్రమ నిల్వల కేసులో తనపై కొనసాగుతున్న క్రిమినల్ విచారణను నిలిపివేయాలని గంభీర్ తరపు న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని హైకోర్టు ఖండించింది. ఈ కేసు విచారణ యథావిధిగా కొనసాగుతుందని స్పష్టంచేసింది.విచారణ సందర్భంగా గంభీర్ న్యాయవాది.. తన క్లైంట్ ఒక మాజీ ఎంపీ అని, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్‌తో పాటు ప్రస్తుత హెడ్ కోచ్ అని, ఆయన సేవా కార్యక్రమాలు గుర్తించి ప్రస్తావించగా.. న్యాయమూర్తి ఘాటుగా స్పందించారు. పేరు చెప్పి కోర్టును ప్రభావితం చేయరాదని మందలించారు. అవి న్యాయ ప్రక్రియకు సంబంధించినది కాదని వ్యాఖ్యానించారు.గతంలో ఈ కేసు విచారణపై హైకోర్టు స్టే విధించింది. ఆ స్టేను ఏప్రిల్ 9వ తేదీన కోర్టు రద్దు చేసింది. దీనిపై గంభీర్ తరపున మళ్లీ విచారణకు విజ్ఞప్తి చేయగా, దానిని కోర్టు ఆగస్టు 29న విచారిస్తానని తెలిపింది. గంభీర్ తరపు న్యాయవాదులు ట్రయల్ కోర్టులో విచారణను తిరిగి నిలిపివేయాలని కోరారు. హైకోర్టు అందుకు అంగీకరించలేదు. కానీ ఈ కేసు విచారణ త్వరలో జరుగుతుందని హామీ ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే,2021 కరోనా రెండో వేవ్‌లో గౌతమ్ గంభీర్‌కు చెందిన ఫౌండేషన్ ఫాబీఫ్లూ ట్యాబ్లెట్లను లైసెన్స్ లేకుండా అక్రమంగా నిల్వ చేసి పంపిణీ చేసిందని ఢిల్లీ డ్రగ్ కంట్రోల్ శాఖ కేసు నమోదు చేసింది. 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్' నిబంధనలను ఉల్లంఘించారని తమ ఫిర్యాదులో పేర్కొంది.ఈ కేసు విషయంపై ఢిల్లీ హైకోర్టులో ఒక పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ దాఖలైంది. దీనిపై విచారణ సందర్భంగా.. మందుల కొరత ఉన్న సమయంలో ఈ విధంగా పంపిణీ చేయడం వల్ల నిజమైన రోగులకు ఇబ్బందులు కలిగాయని కోర్టు అభిప్రాయపడింది. గౌతమ్ గంభీర్ ఫౌండేషన్ తప్పు చేసిందని డ్రగ్ కంట్రోలర్ హైకోర్టుకు నివేదించింది.ఈ కేసుకు సంబంధించి గంభీర్ తరపు న్యాయవాదులు నాలుగేళ్లుగా వాదనలు వినిపిస్తున్నారు. ప్రజల సహాయార్థమే ఫాబీఫ్లూ ట్యాబ్లెట్లను నిల్వచేసి పంపిణీ చేశారని, సేవా కార్యక్రమాలకు లైసెన్సులు అవసరం లేదని వాదించారు. అయితే ఈ వాదనలతో కోర్టు ఏకీభవించలేదు. ఏ ఉద్దేశంతో చేసినా ఔషధాల నిల్వ, పంపిణీ విషయంలో చట్టపరమైన నియమాలు తప్పక పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310